624) దేసాక్షి/శహన

ప॥ ఇందరు నెఱిగిన దీ బదుకు । పొందినదాకా భోగించవలయు ।

చ॥ పొట్టబోరుగు లివె పుణ్యపాపములు । నట్టనడుమనే నాబదుకు ।
వెట్టిమోపువో వెడ సంసారము । ముట్టినదాక మోపగవలెను ॥

చ॥ తోడునీడ యిది తొలగనిజన్మము । యేడకు బోరాదు యీబదుకు ।
వీడనికట్లు వెడవెడ యాసలు । వూడినదాక నుండగవలెను ॥

చ॥ చేతిలో ధనము శ్రీవేంకటపతి । యీతనితోడిదె యీబదుకు ।
ఆతుమలోనే యలవైకుంఠము । ధాతు మాతుగని తలచగవలెను ॥